

గూడు చెదిరె... గుండె పగిలె..!

ప్రతి రోజూ విదేశీ విహంగాలైన సైబీరియన్ పక్షుల కిలకిల రావాలతో శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం వీరాపురం గ్రామం మేల్కొంటోంది. అన్ని గ్రామాల్లో కోడి జనాన్ని నిద్రలేపితే ఇక్కడ మాత్రం ఈ ఎర్రకాళ్ల కొంగలు గ్రామస్తులను లేపుతాయి. ఈ ఊరి అతిథిలా వచ్చే ఈ పక్షులను అక్కడి గ్రామస్తులు ఎంతో ప్రేమతో చూసుకుంటారు. వాటి కిలకిలరావాలను ఎంతో సంతోషంగా వింటూ ఉంటారు. ఇంత సంతోషంగా విహరిస్తున్న ఆ పక్షులు ఒక్కసారిగా ప్రకృతి ప్రకోపానికి గురయ్యాయి. సోమవారం రాత్రి గాలివాన బీభత్సం దాటికి పక్షుల గూళ్లు నేలవాలాయి. వందలాది పక్షులు మృత్యువాత పడ్డాయి. ఈ ఘనతో గ్రామంలో ఒక్కసారిగా విషాదచాయలు అలముకున్నాయి





సోమవారం రాత్రి వీచిన గాలివానకు వీరాపురం గ్రామంలో చనిపోయిన సైబీరియన్ పక్షి పిల్లలు, ఇలాంటి వందలాది పక్షి పిల్లలు మృతి చెందిన సమూహాలు పెద్ద సంఖ్యలో ఆ గ్రామంలో ఉన్నాయి...

- ◆ వీరాపురంలో సైబీరియన్ పక్షుల హాహాకారాలు
- ◆ 'అతిథు'లపై ప్రకృతి ప్రకోపం
- ◆ గాలివాన బీభత్సానికి పిట్టాల్లా రాలిపోయిన విదేశీ విహంగాలు
- ◆ కాల్లు విరిగి... రెక్కలు చెదిరి.. రక్తపు గాయాలతో మృత్యువాత
- ◆ కుప్పలుగా పక్షుల కళేబరాలు
- ◆ సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం, అధికారులు విఫలం

ప్రజాశక్తి-చిలమత్తూరు

చిలమత్తూరు మండలం వీరాపురం పరిసర గ్రామాలకు సైబీరియన్ పక్షులు ప్రతి ఏడాది వస్తుంటాయి ఇక్కడ సంతానోత్పతి అనంతరం స్వదేశానికి తిరిగి వెళ్తాంటాయి. అలాంటి అతిథి పక్షులకు కష్టం వచ్చిపడింది. సోమవారం రాత్రి వీచిన గాలివాన దెబ్బకు పక్షుల గూడు చెదిరిపోయింది. నెలల తరబడి గూడు పెట్టుకుని గుడ్లు పొదిగి పిల్లలను పునరుత్పత్తి చేసిన పక్షులు ఒక్కసారిగా ప్రకృతి ప్రకోపానికి గురయ్యాయి. గాలివాన దెబ్బకు వందలాది పక్షులు మృతి చెందాయి. గ్రామం, పరిసర పొలాల్లో ఎక్కడ చూపిన సైబీరియన్ పక్షుల పిల్లల కబేలాలే కన్పిస్తున్నాయి. రెక్కలతెగి కిందపడిన చిన్న పక్షుల ఆర్థనాదాలు ఆ గ్రామాన్ని ఒక్కసారిగా ఉలిక్కిపడేలా చేసింది. గతంలో ఎన్నడూ చూడని విధంగా కుప్పలు కుప్పలుగా పక్షి పిల్లల కబేలాలు మంగళవారం ఉదయం గ్రామంలో దర్శనమించాయి. వీటిని చూసిన జనం కన్నీటి పర్యంతం అయ్యారు. చెట్ల కింద ముళ్ల కంపల్లో చిక్కుకుని వందలాది పక్షులు మృత్యువాత పడ్డాయి. చెట్లకు వేలాడుతూ మృతి చెందిన పిల్ల పక్షులను చూసి తల్లి పక్షులు మూగరోదన చేశాయి. ఇంతంటి కష్టానికి ప్రకతి విలయం ఎంత కారణమో వీటి రక్షణలో ప్రభుత్వం, సంబందిత శాఖల వైఫల్యం కూడా అంతలా కన్పిస్తోంది.



గూడులో మరణించిన పిల్ల పక్షిని చూస్తున్న తల్లి పక్షి

ఛిద్రమైన 'అతిథి' ప్రయాణం..

సైబీరియన్ పక్షులకు ఓప్రత్యేక ఉంది. ఇవి ప్రతి ఏటా పిబ్రవరిలో రష్యా నుంచి ఎల్లలు దాటి సంతానోత్పత్తి కోసం చిలమత్తూరు మండలం వీరాపురం, వెంకటాపురం గ్రామాలకు వస్తాయి. ఈ ఎర్రకాళ్ల కొంగలు వాటి సంతానాన్ని ఇక్కడ చేసుకుని మళ్లీ జూలై, ఆగస్టులో పిల్లలతో కలిసి వారి దేశానికి వెళ్లిపోతాయి. ఇది దశాబ్దాల కాలంగా కొనసాగుతోంది. సంతానోత్పత్తికి అనువైన ప్రదేశంగా భావించి వీరాపురానికి వచ్చే ఈ ఎర్రకాళ్ల కొంగలను అతిథి పక్షుల్లా భావించి గ్రామస్తులు ఎంతో ప్రేమగా చూసుకుంటారు. ఐదేళ్ల క్రితం వరకు ఇక్కడ నీరు, ఆహారం వసతి తగ్గడంతో పక్షుల రాక కూడా తగ్గింది. గత రెండేళ్లుగా వర్షాపాతం ఎక్కువ నమోదు కావడంతో పక్షుల సంఖ్య మళ్లీ పెరిగింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఈ రెండేళ్లలో పక్షులు పెద్ద సంఖ్యలో వీరాపురం గ్రామానికి వచ్చాయి. ఈ ఏడాది వీటి సంఖ్య మరింత పెరిగింది. గ్రామంలో చెట్లన్నీ ఈ పక్షుల గూళ్లతో నిండిపోయాయి. ఇటీవల ఈ పక్షులు గుడ్లు పొదిగి పిల్లల పునరుత్పత్తి జరిగింది.

చెదిరిన పక్షుల గూడు

20 నుంచి నెల రోజుల వయస్సున్న పక్షి పిల్లలు గూళ్లలో ఉన్నాయి. కాగ సోమవారం రాత్రి ఒక్కసారిగా ఈ వీరాపురం పరిసర గ్రామాల్లో గాలివాన బీభత్సం సృష్టించింది. దీంతో పక్షుల గూళ్ల చెదిరిపోయాయి. వాటిలో ఉన్న పిల్ల పక్షులు కింద పడి మృతి చెందాయి. మరికొన్ని రక్తగాయాలతో కాళ్లు విరిగి నడవలేని స్థితికి చేరుకున్నాయి. ఎక్కడ చూసినా వందలాది పక్షుల కబేళాలు కన్పించాయి. ఏ చెట్టు కింద చూసినా కాళ్లు విరిగి కుంటుతున్న పక్షులు... రెక్కలు విరిగి ఎగరలేక అగచాట్లు పడుతున్న, మతి చెందిన పక్షులు కన్పించాయి. ఇక రెండు నెలల్లో పక్షుల సొంత దేశానికి వెళ్లే సమయంలో ప్రకృతి సృష్టించిన విలయ తాండవానికి ఆ పక్షుల జీవన రెక్కలు తెగిపోయాయి. మొత్తంగా ఎన్ని పక్షులు మరణించాయన్న దానిపై అధికారులు ఆ గ్రామంలో పర్యటించి లెక్కలు వేస్తున్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమా..?



చెట్టు మధ్య నుంచి వెళ్లిన విద్యుత్ తీగలు

పక్షుల మృతి గాలివాన బీభత్సంతో పాటు.. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కూడా ఓ కారణం అయ్యి ఉండోచ్చనే వాదన విన్పిస్తోంది. గాలివానకు చెట్లపై ఉన్న పక్షి పిల్లలు కింద పడ్డాయి. వీటిలో ఎక్కువ శాతం వాటికి కాళ్ల,రెక్కలు విరిగాయి. ఒక చెట్టులో మాత్రం కింద పడ్డ అన్ని పక్షి పిల్లలూ మృతి చెందాయి. ఆ చెట్టు కొమ్మల మధ్యన విద్యుత్ తీగలు వెల్లాయి. దీనికి కొంతదూరంలో విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ఈ నేపథ్యంలో పక్షి పిల్లల మతి వెనుక విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కూడా ఓ కారణం అయ్యి ఉండోచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అనేక పక్షులు ఉంటున్న మహా వక్షంలో విధ్యుత్ తీగలు ఉన్నా వాటిని మార్చేందుకు విద్యుత్ శాఖ అధికారులు ప్రయత్నం చేయలేదు. కనీసం రక్షణ కవచాలు కూడా ఏర్పాటు చేయలేదు. దీంతో పక్షుల మరణాలు మరింత పెరిగాయి.

అధికారుల వైఫల్యమే...?

జిల్లాకు వచ్చే ఈ సైబీరియన్ పక్షులను అతిథుల్లా చూసుకోవడమే కాదు.. వాటి రక్షణను అధికారులు చూసుకోవాల్సి ఉంది. ఎంతో ప్రత్యేకత ఉన్న ఈ పక్షల రక్షణలో సంబంధిత శాఖలు పూర్తిగా వైఫల్యం చెందారనే విమర్శలు సర్వత్రా వ్యక్తం అవుతున్నాయి. అతిథి పక్షుల ప్రాణం పోవడానికి పకతి విలయతాండవం ఎంత కారణమో... ప్రభుత్వం, సంబందిత శాఖల వైఫల్యం కూడా అంతే ఉందనే వాదన బలంగా విన్పిస్తోంది. వీరాపురం గ్రామంలో 2016లో కూడా ఇలాగే ఒకసారి జరిగింది. అప్పుడు వందలాది పక్షుల పిల్లలు మత్యువాత పడ్డాయి. కాళ్లూ రెక్కలు విరిగి నరకయాతన పడ్డాయి. ఆ తర్వాత పక్షుల రాక బాగ తగ్గింది. అప్పటి ప్రభుత్వం అధికారులు ఇలాంటి పరిస్థితులు భవిష్యత్తులో రాకూడదని పక్షులకు కత్రిమ గూళ్ల ఏర్పాటు, చెట్లు పెంపకం, ఆహారం అందించడం వంటి కార్యక్రమాలు చేపడుతామని ప్రగల్బాలు పలికారు. అయితే 6 ఏళ్లుగా చేసింది ఏమీ లేదు. అటు పర్యాటక శాఖ, ఇటు అటవీశాఖ, పశువైద్య శాఖలు మాటలు తప్పా ఆచరణలో సైబీరియన్ పక్షుల సంరక్షణకు తీసుకున్న చర్యలు ఏమీలేవు. పక్షులకు ఏదైనా జరిగినప్పుడు అధికారులు అలా వచ్చి ఇలా వెళ్లిపోతుంటారు.

మరణించినా నిర్లక్ష్యమే...

సోమవారం రాత్రి ప్రకృతి ప్రకోపానికి సైబీరియన్ పక్షుల పిల్లలు వందల్లో మరణించాయి. గ్రామస్తులు పక్షుల కబేళాలను పెద్ద ఎత్తున సామాజిక మాధ్యమాల ద్వారా బయట ప్రపంచానికి తెలియజేశారు. ఇంత పెద్ద ఘటనా జరిగినా కూడా అధికారులు మంగళవారం మధ్యాహ్నం వరకు ఆ గ్రామాన్ని సందర్శించిన దాఖలాలు లేవు. 'పక్షులే కదా పోతేపోని' అనుకున్నారో ఏమీ ఏ అధికారి కూడా వీటి గురించి పెద్ద పట్టించుకోలేదు. పశువైద్య సిబ్బంది అందుబాటులో ఉంటే కొన్ని పక్షుల ప్రాణాలైన కాపాడే పరిస్థితి ఉండేదని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ ప్రాంతానికి రెగ్యులర్ పశువైద్యులు లేరు. ఇన్‌ఛార్జులు ఉన్నా వారు స్థానికంగా ఉండరు. ఎప్పుడైన ఇలాంటి ఘటన జరిగితే పరిశీలన చేసినట్లు ఫొటోలు దిగడం వెళ్లిపోవడం పరిపాటిగా మారింది. మంగళవారం నాడు అదే జరిగింది.



పక్షులను సంరక్షించాలి

సైబీరియన్ పక్షుల సంఖ్యకు అనుగుణంగా వీరాపురం, పరిసర గ్రామాల్లో చెట్లు సరిపోవడం లేదు. రావి, చింత చెట్లు ఉంటే అందులో గూళ్ళు ఏర్పాటు చేసుకుంటాయి. అవిలేకపోవడంతో జాలీ, చీమజాలీ వంటి కంపచెట్ల పై గూళ్ల పెట్టి సంతానోత్పత్తి చేసుకుంటున్నాయి. రెక్కలు వచ్చి ఎగిరే సమయంలో ఆ కంపల్లో చిక్కుకొని పక్షులు నరకయాతన పడుతుంటాయి. దీనిపై ప్రభుత్వం, అధికారులు స్పందించి పక్షుల నివాసానికి అనువైన మొక్కలు నాటాలి. ఈ మేరకు అటవీశాఖ అధికారులు చొరవ చూపాలి. ప్రభుత్వం నిధులు కేటాయించి పక్షులను సంరక్షించాలి.

వేణుగోపాల్ రెడ్డి, పక్షుల సంరక్షకుడు, వీరాపురం గ్రామం



కృత్రిమ గూళ్లు ఏర్పాటు చేయాలి

ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగింది. పక్షులను సంరక్షించడానికి వాటిని ఆకర్షించేలాగా కత్రిమ పక్షి గూళ్ల ఏర్పాటు చేయవచ్చు. ఉన్న చెట్లు, ఇళ్ల మిద్దెలపై కత్తిమ గూళ్ల ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఇక్కడ మంచి ఆహారాన్నీ పక్షులకు ఇవ్వొచ్చు. ఆ రకంగా ఏర్పాటు చేసి ఉంటే ఈ రోజు వందలాది పక్షిపిల్లలు కిందపడి మతి చెందేవి కాదు. పక్షుల సంరక్షణపై అధికారులు మాటలకే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వాల వైఫల్యం ప్రతి ఏడాది కన్పిస్తోంది. ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం వీడి పక్షుల సంరక్షణకు శాశ్వత చర్యలు తీసుకోవాలి.

గిరీశ్ రెడ్డి, వీరాపురం గ్రామస్తుడు.



పక్షులు మృతి బాధాకరం

సైబీరియన్ పక్షులను ఎంతో ప్రేమగా చూసుకుంటాం. మా ఊరికి వచ్చే అతిథులుగా వాటిని గ్రామస్తులు అందరూ భావిస్తారు. అలాంటి పక్షులు గాలివానకు కింద పడి మరణించడం బాధాకరం. వీటి మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. సోమవారం రాత్రి నుంచి గ్రామస్తులు అంతా దీనిపైనే చర్చించుకుంటున్నారు. రాబోయే కాలంలో ఇలాంటివి పునరావతం కాకుండా సంబంధిత శాఖ అధికారులు పక్షులకు రక్షణ కల్పించాలి. ఇదే విషయాన్ని ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి సైబీరియన్ పక్షుల రక్షణను కోరుతాం.

లక్ష్మీపతిరెడ్డి, గ్రామ సర్పంచి.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ యు.హరిప్రసాద్‌రెడ్డి

సకాలంలో 'సమాచారం' ఇద్దాం

రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ యు.హరిప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సమాచార హక్కు చట్టం కింద సమాచారం కోరుతూ అధికారులకు అందే దరఖాస్తులను సెక్షన్ 6(1) కింద సకాలంలో సమాచారాన్ని అందించాలని రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ యు.హరిప్రసాద్ రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం ఉదయం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్సు హాల్లో రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ కలెక్టర్ ఎమ్.గౌతమి, ఎస్పీ కంచి శ్రీనివాసరావు, జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌లతో కలిసి ఆర్టీఐ దరఖాస్తులపై సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం- 2005 మేరకు ప్రజలు కోరుతున్న సమాచారాన్ని సకాలంలో పారదర్శకతతో అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రత్యేకించి దరఖాస్తుదారుడు కోరుతున్న సమాచారం సిద్ధంగా ఉన్నప్పుడు సెక్షన్ 6(1) లో సూచించిన 30 రోజుల సమయం కోసం వేచి చూడకుండా సమాచారాన్ని అందించాలన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని ప్రభుత్వ కార్యాలయాల రికార్డులను డిజిటలైజ్ చేసేందుకు ప్రయత్నించాలన్నారు. సెక్షన్ 19(1)19(3) కింద దరఖాస్తులను కమిషన్ చురుగ్గా పరిష్కరించడంతో రాష్ట్రంలో ప్రథమ స్థానంలో ఉన్నామని, భారతదేశంలో మూడవ స్థానంలో నిలిచామన్నారు. కలెక్టర్ గౌతమి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం వచ్చినప్పటి నుంచి సకాలంలో దరఖాస్తుదారులు కోరిన సమాచారాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. ఎప్పటికప్పుడు 4(1ఎ) తాజా సమాచారాన్ని అప్లోడ్ చేస్తున్నామన్నారు. జిల్లాలో కూడా సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పించామన్నారు. ప్రజా ప్రయోజనాల దష్ట్యా సమాచారం అందుబాటులో ఉంచి ప్రజలకు అందించేందుకు కషి చేస్తామన్నారు. ఎస్పీ శ్రీనివాస రావు మాట్లాడుతూ పోలీస్ శాఖలో సమాచార హక్కు చట్టం దరఖాస్తులను సకాలంలో పరిష్కరిస్తున్నామని తెలిపారు. ఇందుకోసం ప్రత్యేకించి అదనపు ఎస్పీని నోడల్ అధికారిగా నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ కుశాల్ జైన్, డిఅర్ఒ గాయత్రి దేవి, కలెక్టరేట్ ఏవో విజయలక్ష్మి, అన్సెట్ సిఇఒ కేశవ నాయుడు, ఆర్డీవో మధుసూదన్, డీఆర్డీఏ, డ్వామా పీడీ పీడీలు నరసింహారెడ్డి, వేణుగోపాల్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులు విశ్వ మోహన్ రెడ్డి, అన్నాదొరై, కుష్బు కొఠారి, మహమ్మద్ రఫీ, వ్యవసాయ శాఖ జెడి చంద్రా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మెప్మా అర్బన్ మార్కెట్లు ఏర్పాటు

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో మెప్మా అర్బన్ మార్కెట్‌లను 1,2వ రోడ్లలో మంగళవారం నాడు ఏర్పాటు చేశారు. కమిషనర్ రమణారెడ్డి, కార్యదర్శి సంఘం శ్రీనివాసులు, ప్రాజెక్టు డైరెక్టర్లు వీటిని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మెప్మా ఉత్పత్తుల ప్రదర్శన, సేల్స్ కోసం మెప్మా అర్బన మార్కెట్‌లను ఏర్పాటు చేశామన్నారు. పొదుపు మహిళల అర్బన్ మార్కెట్ ద్వారా స్టాల్స్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మహిళలు ఎంచుకున్న జీవనోపాదులకు అవసరమైన సాంకేతిక, మార్కెటింగ్ సహకారాలు అందించడానికి వివిధ బహుళ జాతి సంస్థలతో ఒప్పందాలు చేసుకునే ప్రయత్నం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ కార్పొరేటర్ శేఖర్‌బాబు, మెప్మా ఇన్‌ఛార్జి ప్రాజెక్టు డైరెక్టర్ అంజాద్ హుస్సేన్, మేనేజర్ ఎ.శ్రీనివాసరెడ్డి, కమ్యూనిటీ ఆర్గనైజర్స్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అచ్చంగా రూ.కోటి మింగేశారు..!

◆ ఉపాధి హామీలో కనగానపల్లిలో భారీగా అవకతవకలు ◆ డ్రై ల్యాండ్ హార్టికల్చర్ పేరుతో నిధులు స్వాహా

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి



ఉపాధి హామీ పథకంలో అచ్చంగా కోటి రూపాయలకుపైగానే కనగానపల్లి మండలం ఒక్క చోటే ఏడాది కాలంలో మింగేశారు. ప్రధానంగా డ్రైల్యాండు హార్టికల్చర్ పేరుతో ఈ అవకతవకలు జరిగినట్టు సామాజిక తనిఖీల్లోనూ స్పష్టమైంది. సత్యసాయి జిల్లా కనగానపల్లి మండలంలో ఉపాధి హామీ పథకం అమల్లో పెద్దఎత్తున అవకతవకలు చోటు చేసుకున్నాయి. వైసిపి నాయకులు బాహాటంగా జరిగిన ఘర్షణతో ఈ అవినీతి కాస్త రచ్చకెక్కింది. నాయకులు, ఉపాధి హామీ క్షేత్ర స్థాయి సిబ్బంది కలిసి వ్యవసాయ కూలీలకు దక్కాల్సిన డబ్బులను ఉద్యానవన మొక్కల పెంపకం పేరుతో దోచేశారు. కూలీలు పనిదినాలు సరిపోవడం లేదంటూ ఆందోళనలు చేస్తుంటే, నేతలు, అధికారులు మాత్రం మధ్యలోనే కాజేస్తుండటం విమర్శలకు తావిస్తోంది.

అచ్చంగా కోటి రూపాయలకుపైగా అవకతవకలు

కనగానపల్లి మండలం పరిధిలో 18 గ్రామ పంచాయతీలున్నాయి. వీటన్నింటి పరిధిలో ఏప్రిల్ ఒకటి 2022 నుంచి 2023 మార్చి 31 వరకు జరిగిన పనుల్లో చూసినప్పుడు సుమారు కోటి రూపాయలకుపైగా అక్రమాలు చోటు చేసుకున్నాయి. ఒక్క కోనాపురం గ్రామం పరిధిలోనే రూ.30 లక్షల రూపాయలు నిధులను నిబంధనలకు విరుద్ధంగా కాజేశారు. ఇక ఆ తరువాత మద్దెలచెరువు గ్రామ పంచాయతీ పరిధిలో రూ.18.67 లక్షలు ఇదే రకంగా మొక్కల పేరుతో డబ్బులు డ్రా చేశారు. దాదలూరు గ్రామ పంచాయతీ పరిధిలో రూ.17.17 లక్షలు, భానుకోట గ్రామ పంచాయతీ పరిధిలో రూ.8.81 లక్షలు, కొండాపల్లి పరిధిలో రూ.15.99 లక్షలు, భద్రాపురంలో రూ.3.9 లక్షలు, కోనేటిపాలెం రూ.2.26 లక్షలు ,ముక్తాపురం గ్రామం పరిధిలో రూ.8.47 లక్షలదు, మామిళ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో రూ.2.70 లక్షలు, ముత్తవకుంట గ్రామ పంచాయతీ పరిధిలో రూ.3.33 లక్షలు, తూముచెర్ల పరిధిలో రూ.7.34 లక్షలు ఇవి ప్రధానమైన పనులకు సంబందించి మాత్రమే. ఇక లక్షల్లోపు జరిగిన పనులు పెద్ద సంఖ్యలోనే ఉన్నాయి. మొత్తంగా చూసినప్పుడు కోటి రూపాయలకుపైగా అవకతవకలు జరిగాయి. ఇంత పెద్దఎత్తున ఒక్క మండలం పరిధిలో చోటు చేసుకోవడం చర్చనీయాంశమవుతోంది. అవి కూడా ఒక్క ఏడాది కాలంలో జరిగిన అవినీతే ఇది. అంతక మునుపు సంవత్సరాల్లో ఏ మేరకు జరిగిందోనన్నది చూడాల్సి ఉంది. కూలీలకు దక్కాల్సిన డబ్బులను మధ్యలోనే కాజేసి వారి కడుపులు కొడుతుండటం గమనార్హం.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

ఒకవైపు ఉపాధి పనులు కల్పించాలని వ్యవసాయ కార్మికులు ఆందోళనలు చేస్తున్నారు. పనిదినాలు సరిపోవడం లేదని అంటున్నారు. మరోవైపు ఈ నిధులను కూలీలకు దక్కకుండా నాయకులు, అధికారులు కలసి కాజేస్తున్నారు. సామాజిక తనిఖీల్లో ఇవి తేలుతున్నా చర్యలుండటం లేదు. మరింత పకడ్బాందీగా కూలీలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది.

పెద్దన్న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు.

మహానాడు వేదికగా మరో డ్రామా : ఎమ్మెల్యే అనంత



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం

తెలుగుదేశం పార్టీ మహానాడు వేదికగా మరోమారు ప్రజలను మోసపూరిత హామీలతో మాయ చేస్తోందని అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆరోపించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలుగా పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్నారు. వైఎస్సార్ విగ్రహానికి జెడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ, వైసిపి జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, నాయకులు, కార్యకర్తలతో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన నాటి నుండి రాష్ట్రంలో అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందుతున్నాయని చెప్పారు. సచివాలయ, వాలంటీర్ వ్యవస్థలతో ప్రజల ముంగిటికే పరిపాలన తీసుకువచ్చారన్నారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా నేరుగా ప్రజల ఖాతాల్లోకే నగదును జమ చేస్తున్నట్లు చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలతో దోపిడీ చేశారని గుర్తు చేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని సూపర్ స్పెషలిటీ ఆస్పత్రిలో ఇప్పటికే మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా ప్రత్యేకంగా కార్పొరేట్ తరహా చికిత్సలు అందించేందుకు మూడు స్పెషలైజేషన్‌లు ఏర్పాటు చేసారని తెలిపారు. అనంతపురం చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కేవలం రోడ్లు, డ్రెయినేజీలకే రూ.650 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో మరింత అభివద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం సలీమ్, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ నదీమ్, ఆహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, నాట్యమండలి ఛైర్మన్ హరిత, ఏడీసీసీ ఛైర్మన్ లిఖిత, వైఎస్సార్ సీపీ రీజనల్ అధ్యక్షుడు రమేష్ గౌడ్, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు, మదన్ మోహన్ రెడ్డి, కొర్రపాడు హుసేన్ పీరా, రిలాక్స్ నాగరాజు, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



ఎడిఎలతో మాట్లాడుతున్న జెడిఎ

2న జిల్లా స్థాయి యాంత్రీకరణ మెగామేళా

జెడిఎ బి.చంద్రానాయక్

ప్రజాశక్తి-అనంతపురం

జూన్ 2వ తేదీన అనంతపురం ఆర్ట్స్ కళాశాల మైదానంలో జిల్లా స్థాయి వైఎస్సార్ యాంత్రీకరణ మెగామేళాను నిర్వహిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బి.చంద్రానాయక్ తెలిపారు. మంగళవారం సాయంత్రం జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఇందుకు సంబంధించి కార్యక్రమం నిర్వహణ, ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడిఎ మాట్లాడుతూ జిల్లా స్థాయి మెగా మేళా 2.0 కార్యక్రమం జూన్ రెండున అనంతపురం నగరం ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ ఎదురుగా ఉన్నా మహిళ క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమం విజయవంతం కోసం 1వ తేదీ నుంచి 171 ట్రాక్టర్లు, మూడు కంబైన్ హార్వెస్టర్లును బ్రాండింగ్ చేయించాలన్నారు. జిల్లాలని అందరూ ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొనేలా వారిని ఆహ్వానించాలని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ కార్యక్రాన్ని ప్రారంభిస్తున్నారని, అదే రోజు జిల్లా స్థాయి కార్యక్రమాన్ని అనంతపురంలో నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎడిఎలు వెంకట రాముడు, యల్లప్ప, లక్ష్మనాయక్, ఏవోలు వెంకటేశ్వర్ ప్రసాద్, శ్యామ్ సుందర్ రెడ్డి, సోమశేఖర్, సాంకేతిక వ్యవసాయ అధికారి బాల నాయక్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత రక్షణపై నేడు సమాలోచన

అనంతపురం : ప్రతి నెలా ఆఖరు బుధవారం జరిగే 'సందర్భం సమాలోచన' కార్యక్రమంలో చేనేత రక్షణ, కర్నాటక ఎన్నికల ఫలితాలపై చర్చాగోష్టి ఉంటుందని సందర్భం సమన్వయకర్తలు నిస్సార్, బాబుద్దీన్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి ఆఖరు బుధవారం వర్తమాన రాజకీయ పరిణామలు, ముందుకొస్తున్న అంశాలపై పౌర సమాజం, మేధావులతో కలిపి అనంతపురం నగరంలోని జన విజ్ఞాన వేదిక కార్యాలయంలో సాయంత్రం 5.30 గంటలకు చర్చాగోష్టి కార్యక్రమం జరుగుతుందని సమన్వయకర్తలు తెలిపారు. నేటి సాయంత్రం జరిగే ఈ కార్యక్రమానికి ప్రగతిశీల వ్యక్తులు, మేధావులు, పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఎంటీపిల నిర్వహణకు అనుమతి తప్పనిసరి

జిల్లా వైద్యాధికారి వీరబ్బాయి

అనంతపురం : జిల్లాలోని ప్రయివేట్ నర్సింగ్ హోంలు, ఆసుపత్రుల యాజమాన్యాలు ముఖ్యంగా గైనకాలజిస్ట్‌లకు ఎంటీపిలు నిర్వహించడానికి అనుమతి తప్పనిసరి అని జిల్లా వైద్యాధికారి వీరబ్బాయి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మెడికల్ టెర్మినేషన్ ఆఫ్ ప్రెగ్నెన్సీ చట్టం ప్రకారం ప్రయివేటు నర్సింగ్ హోం, ఆస్పత్రిలో ఎంటీపిలు నిర్వహించడానికి తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు, అర్హత ఉండాలన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

కార్మికుల హక్కుల సాధనే సిఐటియు లక్ష్యం

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్: కార్మికుల హక్కుల సాధనే సిఐటియు లక్ష్యమని జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన సిఐటియు ఆవిర్భవించినప్పటి నుంచి నేటి వరకు కార్మిక వర్గం కోసం చేసిన పోరాటాల గురించి వివరించారు. మే 31 నుంచి జూన్ 9వ తేదీ వరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టనున్న రాష్ట్ర జాతాను జయప్రదం చేయాలని కోరారు. అలాగే స్థానిక వినాయక కూడలి నుంచి లక్ష్మీబజార్, కణేకల్ రోడ్డు, కెడి ప్యాలెస్‌రోడ్డు, ఓబులాపురం రోడ్డు, బళ్ళారి రోడ్డు మీదుగా తిరిగి వినాయక కూడలి వరకు పెద్దఎత్తున నినాదాలు చేస్తూ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శివ, మధు, అంజి, నాగరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాము, వన్నూరుస్వామి, సిద్దలింగ, ఎర్రిస్వామి, విజయ్, ఆదిలక్ష్మి, వన్నూరమ్మ పాల్గొన్నారు.

అనంతపురం : నగర శివారులోని సోములదొడ్డి వద్ద ఉన్న ఐఎంఎల్ డిపో కార్యాలయం ముందు సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మాజీ అధ్యక్షులు నూరుమహ్మద్ ముఖ్య అతిథిగా హాజరై సిఐటియు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిపో నాయకులు నాగార్జున, మోహనరెడ్డి, తిరుపాల్, మారుతి, నల్లప్ప పాల్గొన్నారు.



సోములదొడ్డి ఐఎంఎల్ డిపో వద్ద సిఐటియు జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆత్మకూరు : ఆత్మకూరులో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు శివశంకర్, చౌడప్ప మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం పని చేస్తున్న బిజెపి విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు గట్టిగా పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు జయమ్మ, ఆశా వర్కర్స్, పంచాయతీ, మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పాల్గొన్నారు.



రాయదుర్గంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

బొమ్మనహాళ్: మండల పరిధిలోని ఉంతకల్ గ్రామం లో సిఐటియు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు నాగమణి కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ సిఐటియు అనేది ఉద్యమాల యుద్ధభేరి అన్నారు. మండలంలోని అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, వీఆర్ఏలు, హమాలీలు, ఐకెపి సిబ్బంది, చేనేత కార్మికులు, ఆటో, లారీ డ్రైవర్లు, భవన నిర్మాణ మేస్త్రీలతో మహాసభ నిర్వహించాలని ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, హమాలీలు, కన్నయ్య, వీఆర్ఏ మారుతి, బండూర్ కమిటీ మెంబర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



తాడిపత్రిలో జెండా ఆవిష్కరిస్తున్న కార్మికులు, సిఐటియు నాయకులు

తాడిపత్రి : పట్టణంలోని సివిల్ సప్లై హమాలీ గోడౌన్, పాత మున్సిపల్ ఆఫీస్, సిఐటియు ఆఫీస్ వద్ద కార్మికులతో కలిసి సిఐటియు నాయకులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి ఉమా గౌడ్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కార్మికవర్గం యావత్తు ఏకం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు జిల్లా సహాయ కార్యదర్శి రాజా రాం రెడ్డి, ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు నాగేశ్వరమ్మ, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు జరీన, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు ప్రసాద్, రామకృష్ణ, భాస్కర్, పవన్, నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి రవికుమార్, మున్సిపల్ ఇంజనీరింగ్ సెక్షన్ అధ్యక్షులు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ కూడలిలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి వి.నిర్మల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలు కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు బి.రామకష్ణ, ఐద్వా మండల అధ్యక్షురాలు ఆర్ఎం కవిత, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ స్థానిక అధ్యక్షుడు కె.సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు మహేష్, సహాయ కార్యదర్శి సుంకన్న, నాయకుడు వినయ్, తదితరులు పాల్గొన్నారు.

'ములకనూరు' డెయిరీని సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూరు : తెలంగాణాలోని వరంగల్ జిల్లా భీమదేవరపల్లి మండలం ములకనూరు మహిళా సహకార డెయిరీని మంగళవారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సందర్శించారు. ఈ డెయిరీని స్ఫూర్తిగా తీసుకొని అనంతపురం రూరల్ మండలం ఆలమూరు జగనన్న లే అవుట్ పక్కన తోపుదుర్తి మహిళా సహకార పాల డెయిరీని ఏర్పాటు చేశారు. దీని కోసం ఎమ్మెల్యే సొంత నిధులు రూ. 20 కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఇది జూన్ రెండో వారంలో ప్రారంభం కానుంది. ఈ క్రమంలో ఎమ్మెల్యే ములకనూరు డెయిరీని సందర్శించి పాల ఉత్పత్తుల తయారీ, ప్యాకింగ్, మార్కెటింగ్, పని చేస్తున్న సిబ్బంది,తదితర వివరాలను తెలుసుకున్నారు. అలాగే తోపుదుర్తి సహకార డెయిరీ ప్రారంభోత్సవానికి ములకనూరు డెయిరీ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే ఆహ్వానించారు.



ములకనూరు డెయిరీని సందర్శించిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

అభివృద్ధే సిఎం జగన్ లక్ష్యం

కుందుర్పి : రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ నిరంతరం కషి చేస్తున్నారని మంత్రి ఉషశ్రీచరణ్ భర్త చరణ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని జంబుగుంపల గ్రామంలో మంగళవారం సర్పంచి గంగాధర అధ్యక్షతన వైసిపి నాయకులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెప్పిన మాట ప్రకారం నవరత్నాలను అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. అనంతరం టిడిపి నాయకులు నరసింహ మూర్తి, క్లిష్టప్ప, వన్నూరుస్వామి వైసిపిలోకి చేరగా ఆయన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కమల నాగరాజు, జడ్పిటిసి రాధాస్వామి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, వైస్ ఎంపీపీ బీజీ సోమనాథ్, వాల్మీకి స్టేట్ డైరెక్టర్ పాలాక్షి, రాజగోపాల్, తిప్పేస్వామి, నింగప్ప, సర్పంచిలు, ఎంపిటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వైసిపిలోకి చేరిన టిడిపి నాయకులు


మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా శివశంకర్‌రెడ్డి ఎంపిక



శింగనమల: శింగనమలలో మంగళవారం మార్కెట్ యార్డ్ డైరెక్టర్లను ఎంపిక చేసే కార్యక్రమం నిర్వహించారు. ఇందులో శింగనమల నియోజకవర్గం మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా డాక్టర్ నీలం శివశంకర్ రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఆవిర్భావం నుంచి పార్టీ కోసం నిరంతరం కష్టపడినందుకు మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు.

సాఫ్ట్‌బాల్, బాస్కెట్ బాల్ పోటీల్లో బికెఎస్ విద్యార్థుల సత్తా

బుక్కరాయసముద్రం : స్థానిక జడ్పి హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్, బాస్కెట్ బాల్ పోటీల్లో రాణిస్తున్నట్లు హెచ్‌ఎం సుమంగళి తెలిపారు. పాఠశాలలో మంగళవారం హెచ్ఎ మాట్లా డుతూ మే 26, 27, 28 తేదీల్లో అన్నమయ్య జిల్లాలో జరిగిన పదో సాఫ్ట్‌బాల్ జూనియర్ బాల బాలికల అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి టోర్నీలో అనంతపురం జిల్లా బాలుర జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ఆ జట్టుకు పదో తరగతి విద్యార్థులు జి.అరవింద్‌రెడ్డి, వై.గణేష్, ఇ.నరసింహ, కె.శశి(9వ తరగతి) ప్రాతినిధ్యం వహించారన్నారు. అలాగే మే 16, 17, 18, 19 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లాలో జరిగిన ఆరో యూత్ బాస్కెట్ బాల్ బాల, బాలికల అంతర్ జిల్లాల రాష్ట్ర స్థాయి టోర్నీలో అనంతపురం జిల్లా బాలికల జట్టు తతీయ స్థానం సాధించిందన్నారు. ఆ జట్టులో కీర్తన (9వ తరగతి) ప్రాతినిధ్యం వహించింద న్నారు. రాష్ట్ర స్థాయిలో రాణించిన విద్యార్థులను, వారికి శిక్షణ ఇచ్చిన పిడి గోపాల్‌రెడ్డిని హెచ్‌ఎంతో పాటు ఉపాధ్యాయులు, పాఠశాల విద్యా కమిటీ, పుర ప్రముఖులు అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం సుమంగళి

ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం

రాయదుర్గం రూరల్ : మహానాడు వేదికగా విడుదల చేసిన తొలి విడత మేనిఫెస్టోలో టిడిపి అధినేత చంద్రబాబు మహిళలకు వరాలు కురిపించారని నియోజకవర్గ పార్టీ మహిళా అధ్యక్షులురాలు భారతి పేర్కొన్నారు. టిడిపి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీపం పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలిండర్ల పథకం దిగువ, మధ్యతరగతి కుటుంబాలకు ఓ వరం అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ప్రశాంతి, జ్యోతి, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక కార్యదర్శి సంపత్ కుమారి, టిడిపి నాయకులు తిప్పయ్య, వెంకటేశులు, మహబూబ్ బాషా, పురుషోత్తం, ఇనాయత్, తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న టిడిపి నాయకులు

జీపుజాతాను జయప్రదం చేయండి

గుత్తి: మున్సిపల్ ఉద్యోగ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన జీపుజాతా ను జయప్రదం చేయాలని గుత్తి అధ్యక్షులు కె.సూర్యనారాయణ, కార్యదర్శి ఎన్. రామాంజినేయులు పిలుపుని చ్చారు. పట్టణంలో మంగళవారం వారు విలేకరు లతో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే జీపుజాతా ఈ నెల 31వ తేదీ హిందూపురం నుంచి ప్రారంభమవుతుందని, జూన్ ఒకటో తేదీ గుత్తి పట్టణా నికి రానుందని తెలిపారు. అంతులో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఫెడరేషన్ గుత్తి ఉపాధ్యక్షుడు మహేష్, సహాయ కార్యదర్శి సుంకన్న, కోశాధికారి ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిటి ఫుట్‌బాల్ అకాడమీకి ఆమిద్యాల విద్యార్థిని ఎంపిక

ఉరవకొండ : మండల పరిధిలోని ఆమిద్యాల హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న బి.అఖిల అనంతపురం నగరంలోని ఆర్‌డిటి ఫుట్‌బాల్ అకాడమీకి ఎంపికైనట్లు హెచ్‌ఎం నాగ మంజుల, పిడి మారుతి ప్రసాద్ తెలిపారు. పట్టణంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆర్‌డిటి నిర్వహించిన ఎంపిక పోట్లీల్ల అఖిల అత్యంత ప్రతిభ కనబరిచి అకాడమీకి ఎంపికైందన్నారు. గతేడాది నవంబర్‌లో తాడేపల్లిగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అఖిల జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించిందని తెలిపారు. రెండేళ్లలో నలుగురు క్రీడాకారులు ఆర్‌డిటి అకాడమీకి ఎంపిక కావడం హర్షణీయమన్నారు. అఖిల ఎంపిక పట్ల సర్పంచి శ్రీరాములు, పాఠశాల కమిటీ ఛైర్మన్ రామాంజనేయులు, సిబ్బంది విద్యార్థులు అభినందనలు తెలిపారు.

పెన్నోబిలేశుని ఆలయ హుండీ లెక్కింపు

ఉరవకొండ : మండల పరిధిలోని పెన్నఅహోబిలంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామికి భక్తులు సమర్పించిన కానుకలను మంగళవారం దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు లెక్కించారు. 31 రోజులకు గానూ ఆలయంలోని హుండీల్లో రూ. 20,21,025, అన్నదాన సత్రం హుండీలో రూ. 4,842 సమకూరినట్లు ఈఓ కే.విజయ్‌కుమార్ తెలిపారు. లెక్కింపు కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ ఉరవకొండ డివిజన్ అధికారి రామతులసి పర్యవేక్షించగా శ్రీహనుమాన్ సేవా సమితి సభ్యులు, ఉరవకొండ డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



హుండీల్లోని సొమ్మును లెక్కిస్తున్న దృశ్యం

సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ

ఉరవకొండ: విడపనకల్ మండల పరిధిలోని పాల్తూరు గ్రామం రైతు భరోసా కేంద్రంలో మంగళవారం ఎంపీపీ కరణం పుష్పావతి భీమిరెడ్డి, ఎఒ పెన్నయ్య సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ అవసరమైన రైతులు ఆర్‌బికెలలో పేర్లు నమోదు చేసుకుంటే సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలు అందజేస్తారని తెలిపారు. 30 కేజీల బస్తాకు రూ. 1674 చెల్లించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి రాణి రాజశేఖర్, వైసిపి నాయకులు కరణం భీమిరెడ్డి, ప్యాపిలి నాగరాజు, డిష్ వెంకటేష్, రాజశేఖర్, దాసరి వెంకటేష్, షణ్ముఖ గౌడ్, మాలింగ, సుంకన్న, మర్రిస్వామి, గ్రామ వ్యవసాయ సహాయ కులు మెర్సీ, సౌందర్య, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మరోసారి జగన్‌ను సిఎం చేద్దాం

బుక్కరాయసముద్రం : రాబోయే ఎన్నికల్లో 175 ఎమ్మెల్యే సీట్లు గెలుపొందాలన్న అధినేత జగన్ పిలుపుమేరకు పని చేసి మరోసారి జగన్‌ను సీఎంను చేద్దామని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వం ఏర్పాటై నాలుగుళ్ళ పూర్తయిన సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అలాగే స్థానిక సొసైటీ కార్యాలయం ఆవరణలో వైఎస్‌ఆర్ విగ్రహం దగ్గర మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి మాట్లడుతూ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని పేర్కొన్నారు. అనంతరం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఏ పి ఓ శ్రీదేవి, జడ్పిటిసి భాస్కర్, సర్పంచి పార్వతి, చెదల్ల సర్పంచి శ్రీనివాస్ రెడ్డి, గువ్వల రాజశేఖర్ రెడ్డి, గువ్వల పెద్ద వెంకటరెడ్డి(సహకార సంఘం డైరెక్టర్), ఎంపీటీసీ కాల్వ వెంకటలక్ష్మి, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎటువంటి సమస్యలు తెలత్తకుండా ఎస్సై వెంకటేశ్వర్లు బందోబస్తు నిర్వహించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి

రాయదుర్గం రూరల్: మరోసారి జగన్‌ను సీఎం చేసేందుకు రాబోయే ఎన్నికల్లో వైసిపి నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో మంగళవారం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాపు మాట్లాడుతూ టీడీపీ శకం పూర్తిగా ముగిసిందని, చంద్రబాబు బూటకపు హామీలను ప్రజలు విశ్వసించడం లేదని ఘాటుగా విమర్శించారు. మహానాడు మేనిఫెస్టోలో గొప్పగా చెప్పుకునే అంశాలేవీ లేవన్నారు. సమావేశంలో వైఎస్‌ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉరవకొండ : రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకిచ్చిన మాటను నెరవేర్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందించారని వైసిపి నేతలు, ప్రజాప్రతి నిధులు పేర్కొన్నారు. జగన్ పాలన చేపట్టి నాలుగేళ్ళు పూర్తయిన సందర్భంగా మంగళవారం స్థానిక మండల కార్యాలయంలో ఎంపీపీ చందా చంద్రమ్మ, వైస్ ఎంపిపి నరసింహులు, కురుబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ గోవిందు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పేదల సంక్షేమమే ఎజెండాగా జగన్ పాలన చేస్తున్నారన్నారు. వారితో పాటు పంచాయతీరాజ్ విభాగం వైసిపి జిల్లా అధ్యక్షులు బసవరాజు, మాజీ ఎంపీపీ ఎర్రిస్వామి, నాయకులు ఉన్నారు.



బెళుగుప్పలో మాట్లాడుతున్న పెద్దన్న, వైసిపి నాయకులుం

బెళుగుప్ప : రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే మరోసారి వైసిపిని గెలిపిస్తాయని ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఎంపీపీ పెద్దన్న తెలిపారు. జగన్ అధికారం చేపట్టి నాలుగేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం బెళుగుప్పలో వైసిపి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పెద్దన్న వైసీపీ మండల కన్వీనర్ పి.శ్రీనివాసులు. సింగిల్‌విండో అధ్యక్షులు బి.శివలింగప్పతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ పాదయాత్రలో చేసిన వాగ్దానాల్లో ప్రతి ఒక్కటీ నెరవేర్చి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు దుద్దేకుంట రామాంజనేయులు, కరుణాకర్, రామినేపల్లి సర్పంచి రమేష్, పురుషోత్తం, తిప్పేస్వామి, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బాలుడి ఆత్మహత్య

తాడిపత్రి రూరల్ : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన ఖాశింషా(15) మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు.. ఖాశింషా 9వ తరగతి చదువుతున్నాడు. ఉదయం ఉపాధి హామీ పనులకు వెళ్లిన తల్లి వన్నూరబీ పని ముగించుకుని ఇంటికి వచ్చి చూడగా తలుపులకు లోపల గడియపెట్టి ఉంది. దీంతో ఆమె ఎంతసేపు పిలిచినా సమాధానం రాకపోవడం తో కిటికీలో నుంచి తొంగి చూడగా ఖాశిం ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. దీంతో ఆమె గట్టిగా కేకలు వేయడంతో చుట్టుపక్కల వారు వచ్చి గడ్డపారతో తలుపులు పగులగొట్టి, ఖాశింషాను కిందికి దించి తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. నరాలకు సంబంధించిన జబ్బు ఉండడంతోనే ఖాశింషా ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని తల్లిదండ్రులు ఫిర్యాదులో పేర్కొన్నారు. రూరల్ ఎఎస్ఐ కాజయ్య తెలిపారు. పోస్టుమార్టం కోసం బాలుడి మృతదేహాన్ని మార్చురీకి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ తెలిపారు.

మట్కా నిర్వాహకులు అరెస్టు.. రూ. 10 లక్షలు స్వాధీనం



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి గంగయ్య

తాడిపత్రి : పట్టణంలో మట్కా నిర్వాహకులపై దాడులు చేసి 17 మంది ని అరెస్ట్ చేసి వారి నుండి రూ. 10,02,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి గంగయ్య తెలిపారు. ఈ మేరకు మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో డిఎస్పి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. పట్టణ సీఐ ఆనందరావు, ఎస్సై ధరణిబాబు సిబ్బందితో మూడు బందాలుగా విడిపోయి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో మెరుపు దాడులు చేసి 17 మంది మక్కా నిర్వాహకులను అరెస్టు చేసి వారి నుండి రూ. 10,02,000 నగదు, మట్కా చీటీలు, 17 బాల్‌పెన్నులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ప్రజలు మట్కా జోలికి పోవద్దని, ఎవరైనా మట్కా నిర్వహిస్తుంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఎవరైనా మట్కా నిర్వహణకు పాల్పడితే జిల్లా నుంచి బహిష్కరిస్తామని హెచ్చరించారు. పట్టణ సిఐ ఆనందరావు, ఎస్సై ధరణి బాబు, వారి సిబ్బందిని డిఎస్పి అభినందించారు.

మిస్సింగ్ కేసు నమోదు

కుందుర్పి: మండల పరిధిలోని నిజవల్లి గ్రామానికి చెందిన శైలజ(17) కనిపించడం లేదని ఆమె తండ్రి కదిరప్ప మంగళవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ కృష్ణమూర్తి తెలిపారు. శైలజ ఈ నెల 25వ తేదీ ఉదయం 7 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ధూమపానం ప్రమాదం : డాక్టర్ సుధీంద్ర

నేడు అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం

ప్రజాశక్తి-అనంతపురం



ధూమపానం ఏ రూపంలోనైనా ప్రమాదకరమేనని, సరదా సరదా అంటూ మొదలు పెట్టే పొగాకు అలవాటు ఎన్నో వ్యాధులకు ముఖ్య కారణమని ప్రముఖ ఛాతీ వైద్య నిపుణులు డాక్టర్. రంగు సుధీంద్ర పేర్కొన్నారు. మే 31వ తేదీ "అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం" సందర్భంగా ఆయన పొగాకు దుష్పరిణామాలపై యువతకు పలు సూచనలు, సలహాలు చేశారు. ప్రపంచంలో ఏడాదికి 70 లక్షల మందికిపైగా ధూమపానం వల్ల చనిపోతు న్నారన్నారు. పొగాకు వాడకం వల్ల ఆయుష్షు పదేళ్లు తగ్గుతుందని, గుండెపోటు, ఉబ్బసం, అనేక రకాల క్యాన్సర్లు, పక్షవాతం, రక్తనాళాల వ్యాధులు, హైబిపి, మధుమేహం, కంటి శుక్లం, వినికిడి లోపం, జ్ఞాపకశక్తి సమస్యలు, చర్మ వ్యాధులు, ఒత్తిడి, పురుషుల్లో స్పెర్మ్ కౌంట్, చలన శీలత కూడా తగ్గిస్తుందన్నారు. రోగనిరోధక శక్తి తగ్గుతుందన్నారు. సిగరెట్ తాగకపోయినా ఒకరి పొగను మరొకరు పీల్చడం ముప్పే అన్నారు. ఇలా ఏటా ఒక మిలియన్ మందికిపైగా మరణిస్తున్నారన్నారు. పొగాకు మానేయడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. సిగరేట్ తాగేవారు అందులోని నికోటిన్‌కు బానిసలయ్యే ప్రమాదం ఉంది. వీటిని కాలుస్తున్న కొద్దీ శరీరం నికోటిన్ మీద ఆధారపడుతుంది. కాబట్టి దీన్ని ఆపివేయడం అంత సులభం కాదు. ఛాతి వైద్య నిపుణులు, పల్మోనాలజిస్ట్‌లు, కౌన్సిలర్ల సాయంతో వాళ్ల స్టేజిని బట్టి పద్ధతులను అనుసరిస్తూ ధూమపానాన్ని పూర్తిగా మానివేయవచ్చు అన్నారు.

గుర్రంపాటి ఓబిలేసుకు డాక్టరేట్



అనంతపురం : పెనుకొండ పట్టణంలోని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులుగా పని చేస్తున్న గుర్రంపాటి ఓబిలేసుకి అనంతపురం నగరంలోని ఎస్‌కెయు వాణిజ్య శాస్త్ర విభాగంలో డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆయన స్వగ్రామం కొత్తచెరువు పట్టణం. జి.ఓబిలేసు "భారతదేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకుల పనితీరుపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సత్వర దిద్దుబాటు చర్యల ప్రభావం" అనే అంశంపై పరిశోధనలు చేశారు. ఈ అంశంలో ఆయనకు లెఫ్టినెంట్ డాక్టర్ జి.రంగనాథ్, ఆచార్యులు ఏవి రమణ మార్గదర్శనం చేశారు. ఆయన పరిశోధన పత్రాలను జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో సమర్పించడంతో పాటు వివిధ జర్నల్స్‌లో ప్రచురితం చేశారు.

రాత్రివేళ హోటళ్లను తెరవొద్దు


పెద్దవడుగూరు: రాత్రివేళ డాబాలు, హోటళ్లు మూసివేయాలని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ శంకరరెడ్డి, ఎస్సై శ్రీనివాసులు హెచ్చరిం చారు. మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో హోటళ్లు, డాబాలు నిర్వహిస్తున్న యజమానుల తో మంగళవారం సిఐ, ఎస్ఐ స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ప్రత్యేక సమావేశం నిర్వహించి చర్చించారు. ప్రతి హోటల్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటుతో పాటు లైటింగ్ ఉండేలా చూసుకోవాలన్నారు. హోటళ్ల ముందు అడ్డదిడ్డంగా వాహనాలు ఉంచకుండా క్రమపద్ధతిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా చూడాలన్నారున. మీ హోటళ్లలో పనిచేసే వారి పూర్తి వివరాలు సేకరించి పెట్టుకోవాలని, పోలీసులు సూచించిన సమయానికే హోటళ్లను బంద్ చేయాలని, ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే డాబాలు, హోటళ్ల యజమానులకు నోటీసులు అందజేశారు.

బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ రిలీవ్

అనంతపురం కార్పొరేషన్ : అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణకు టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్‌గా పదోన్నతి కల్పిస్తూ జమ్మలమడుగుకు బదిలీ చేశారు. ఈ మేరకు ఉత్తర్వులు అంది రోజులు గడుస్తున్నా ఆయన ఈ పోస్టులోనే కొనసాగుతున్నారు. ఎట్టకేలకు టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు కమిషనర్ రమణారెడ్డి మంగళవారం ఆయనను రిలీవ్ చేశారు. దీంతో మురళీకృష్ణ సహోద్యోగిని బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ దుర్గాంజలికి పదవీ బాధ్యతలు అప్పగించారు.

భరణం చట్టంలో మార్పులు చేయాలి

అనంతపురం : దాదాపు వందేళ్ల క్రితం అప్పటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన 125 సిఆర్‌పిసి క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ (భరణం)చట్టంలో మార్పులు చేసి, మనిషికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కును కాపాడాలని, అందుకు సంబంధించిన బిల్లును పార్లమెంట్‌లో ఆమోదింపజేయాలని కర్ణాటక విశ్రాంత డిజిపి డాక్టర్ అమర్ పాండే పేర్కొన్నారు. బెంగళూరు లోని ఆర్‌వి యూనివర్సిటీలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్యానెల్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరవగా ఏపీ నుంచి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్ సాయికుమార్, మహిళా కోఆర్డినేటర్ దీప పాల్గొన్నారు. ప్యానెల్ మీటింగ్‌లో ఏపి నుంచి సాయి ట్రస్ట్‌కు అవకాశం కల్పించి నందుకు విజయ్ సాయి కుమార్, దీప కతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో త్వరలో రాష్ట్రపతికి వినతి పత్రం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.



అమర్ పాండేతో సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ్‌సాయికుమార్, దీప

ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడితే పతనం తప్పదు

ప్రజాశక్తి-ఉరవకొండ

ఉద్యోగుల జీవితాలతో చెలగాటమాడితే ప్రభుత్వ పతనం తప్పదని ఉద్యోగ సంఘాల నాయకులు హెచ్చరించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఎపి ఉద్యోగుల సంఘం ఉరవకొండ తాలూకా అధ్యక్షులు వసికేరి మహేష్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టగా తహశీల్దార్ షాబుద్దీన్, ఎంపీడీవో చంద్రమౌళి, సబ్ ట్రెజరీ ఆఫీసర్ నాగేంద్ర, ఏపీటీఎఫ్ నాయకులు హనుమప్ప, సాకే భాస్కర్, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల జిల్లా ఉపాధ్యక్షులు హనుమంత్ రెడ్డి, విశ్రాంత ఉద్యోగులు, పెన్షనర్ల సంఘం నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి అధినేత జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చాక నెరవేర్చడంలో విఫలమయ్యారన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించడమే కాకుండా జీతాలు ఇవ్వడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. ముఖ్యంగా సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్ధరించాల న్నారు. ప్రతి నెలా ఒకటో తేదీనే జీతభత్యాలు చెల్లించేలా ప్రత్యేక చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎంఎంఆర్ డైలీ వేజెస్ కంటెంజెంట్ ఉద్యోగులను తక్షణమే రెగ్యులర్ చేయాలన్నారు. అన్ని శాఖల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. బకాయిలు, డిఎ, అరియర్స్‌ను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్ముకు భద్రత కల్పించాలని, పదవీ విరమణ చేసిన రోజునే ఉద్యోగులకు అన్ని ఆర్థిక ప్రయోజనాలను అందించాలన్నారు.



రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న ఉద్యోగులు

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను సమావేశపరిచి చర్చించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయకపోతే ఎపి ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎర్రిస్వామి, ట్రెజరర్ శివయ్య, వైస్ ప్రెసిడెంట్ తిరుపాల్ నాయక్, జాయింట్ సెక్రటరీలు, వీఆర్వో, వీఆర్‌ఎ సంఘాల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అహ్మద్ విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాసులు

డ్రగ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం : ఎస్పీ

ప్రజాశక్తి-అనంతపురం క్రైం

డ్రగ్స్ రహిత సమాజం కోసం సమిష్టిగా అందరూ కషి చేద్దామని ఎస్పీ కె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలోని ప్రయివేటు, ప్రభుత్వ కళాశాలల కరస్పాండెంట్‌లు, ప్రిన్సిపాళ్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రగ్స్ తీసుకోవడం వల్ల వచ్చే అనర్థాలపై కళాశాలల విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ అనర్థాలను సూచిస్తూ కళాశాలల వద్ద హోర్డింగులు ఏర్పాటు చేయాలన్నారు. డ్రగ్స్ అమ్మినా తీసుకున్నా టోల్ ఫ్రీ నెంబర్ 14500కు కాల్ చేస్తే వెంటనే స్పందిస్తామన్నారు. సమచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ అర్.విజయభాస్కర్ రెడ్డి, అనంతపురం డీఎస్పీ ప్రసాదరెడ్డితో పాటు జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల ప్రిన్సిపాళ్ళ, కరస్పాండెంట్ లు పాల్గొన్నారు.

2న జాబ్‌మేళా

ఉరవకొండ : పట్టణంలోని మహాత్మా డిగ్రీ కళాశాలలో జూన్ 2వ తేదీ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ బసవరాజు తెలిపారు. కళాశాలలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జాబ్‌మేళాలో 12 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని, 10, ఇంటర్, డిగ్రీ, బి.టెక్ చదివిన వారు బయోడేటా వివరాలతో పాల్గొనవచ్చని సూచించారు. మరిన్ని వివరాలకు 90100 39901 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.

సంక్షేమ ఫలాలు ఇంటింటికీ అందాలి

మంత్రి ఉషశ్రీచరణ్

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

రాష్ట్రంలో ప్రతి ఇంటికీ ఏదో ఒక సంక్షేమ ఫలం అందాలన్నదే ముఖ్యమంత్రి జగన్ కల అని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. కంబదూరు మండల పరిధిలోని రాళ్ల అనంతపురం గ్రామంలో మంగళవారం ఆమె స్థానిక నాయకులతో కలిసి గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ ప్రతి ఇంటి దగ్గరికీ వెళ్లి ప్రజల సాధక బాధలు విన్నారు. ఏమైనా సమస్యలుంటే అక్కడే ఉన్న సంబంధిత అధికారులతో చర్చించి వాటికి పరిష్కార మార్గాలు



గడపగడపకూ కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి ఉషశ్రీచరణ్

చూపించారు. ప్రతి ఇంటిలో ఏదో ఒక సంక్షేమ ఫలితం దక్కుతుండటంతో గ్రామాల్లో జగన్‌కు మరింత ఆదరణ లభించడం ఆనందదాయకమన్నారు. మంత్రి వెంట వివిధ శాఖల అధికారులు, వైసిపి నాయకులు ఉన్నారు.

టిడిపితోనే రాష్ట్ర భవిష్యత్తు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

టిడిపితో రాష్ట్ర భవిష్యత్తు సాధ్యమని ఆ పార్టీ మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు పేర్కొన్నారు. మహానాడు వేదికగా పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు 5 కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు గ్యారెంటీ ఇస్తూ ప్రకటించిన పథకాల పట్ల మండల కేంద్రమైన బ్రహ్మసముద్రంలో మంగళవారం తెలుగుతమ్ముళ్లు, మహిళా కార్యకర్తలు సంబరాలు చేసున్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అలాగే పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సంరదృంగా మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం రాజమండ్రిలో మహానాడు వేదికగా చంద్రబాబు ముందస్తు మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాల ద్వారా ఏపీలో దాదాపు ప్రతి కుటుంబానికి ప్రయోజనం చేకూరుతుందన్నారు. మహిళా శక్తి ద్వారా ఒక కుటుంబంలో ఎంతమంది మహిళలు ఉన్నా లబ్ధి చేకూరుస్తూ మహిళలకు పెద్ద పీట వేశారని తెలిపారు. గత ఎన్నికల సమయ్లుఓ వైసిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి మాయమాటలు చెప్పి, అనేక వాగ్ధానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత నెరవర్చకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. ముఖ్యంగా సిపిఎస్, ప్రత్యేక హోదా, మద్యపాన నిషేధం, 30 లక్షల ఇళ్లు, 45 ఏళ్లకు పింఛను, రూ. 3000 పింఛను, జాబ్ క్యాలెండర్, సన్నబియ్యం, పేదలందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్, తదితర వాగ్ధానాలను అమలు చేయకుండా టాప్-9 నవ మోసాలు చేశారన్నారు. ఈ నేపథ్యంలలో మహానాడు వేదికగా టిడిపి ముందస్తు మేనిఫెస్టో విడుదల చేసిందన్నారు. చంద్రబాబును సీఎం చేస్తే భవిష్యత్తుకు గ్యారెంటీ ద్వారా సంక్షేమ పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరికీ అమలు చేస్తారని తెలిపాశారు. అలాగే కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా మాదినేని ఉమామహేశ్వర నాయుడును శాసనసభకు పంపితే నియోజవర్గం అభివద్ధి జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల క్లస్టర్-1 ఇన్‌ఛార్జి అంకె ఓబులేసు, మండల మాజీ కన్వీనర్, మాజీ సర్పంచి జి.కేశవరెడ్డి, బ్రహ్మసముద్రం గ్రామ కమిటీ అధ్యక్షుడు వడ్డే వెంకటేష్, ఎరడికెర గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకష్ణ, వెస్ట్ కోడిపల్లి మాజీ ఎంపీటీసీ చన్నమల్ల, భైరవానితిప్ప గ్రామ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున, గుండిగానిపల్లి మాజీ సర్పంచి మారెక్క, సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహం వద్ద సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు, కార్యకర్తలు

వృద్ధాశ్రమంలో వస్త్ర, అన్నదానం

ప్రజాశక్తి-యాడికి

మండలంలోని రాయలచెరువు గ్రామంలో ఉన్న లీలావతి వద్ధాశ్రమంలో దాతలు మంగళవారం నాడు వస్త్ర, అన్నదానం నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకురాలు కష్ణవేణి తెలిపారు. రాయలచెరువు గ్రామానికి చెందిన రంగనాయకులు తన తల్లి వర్ధంతి సందర్భంగా వద్ధులకు ఈ సాయం చేశారని చెప్పారు. పెద్దవడుగూరు మండలం మిడుతూరు గ్రామానికి చెందిన రామాంజనేయులు తన భార్య శివలక్ష్మి 2వ వర్ధంతి సందర్భంగా అన్నదానం నిర్వహించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రంగనాయకులు, రామాంజనేయులు కుటుంబ సభ్యులు, ఆశ్రమ నిర్వాహకురాలు పరిమి కష్ణవేణి పాల్గొన్నారు.

వేరుశనగ విత్తన పంపిణీ ప్రారంభం

ప్రజాశక్తి-యాడికి

మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రంలో వైసిపి మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు, ఉప సర్పంచి కాసా చంద్రమోహన్, ఏవో మహబూబ్ బాషా ఆధ్వర్యంలో సబ్సిడీ వేరుశనగ విత్తన పంపిణీని మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా బొంబాయి రమేష్ నాయుడు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే ప్రభుత్వం రైతులకు నాణ్యమైన వేరుశనగ విత్తనాన్ని 40 శాతం సబ్సిడీతో అందిస్తోందని చెప్పారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చెన్నప్ప, ఎంపీటీసీలు ఆవుకు నాగరాజు, వెంకట్ నాయుడు, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, గ్రామ వ్యవసాయ అధికారి రేష్మా, రైతులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నేరం

పజాశక్తి-రాయదుర్గం రూరల్

బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వం స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్(ఎస్ఓపి) తీసుకొచ్చిందని, కావున ఎవరైనా బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా శిక్షార్హులవుతారని తహశీల్దార్ మారుతి హెచ్చరించారు. బాల్య వివాహాలపై కొత్తగా తీసుకొచ్చిన చట్టాలపై అవగాహన కల్పించేందుకు మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాల యంలో నిర్వహించిన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు చేసినట్లు తెలిస్తే వరుడు తల్లిదండ్రులు, వధువు తల్లిదండ్రులు, పెళ్లి పెద్దలు, పెళ్లికి హాజరైన వారిపై చట్ట ప్రకారం చర్యలు తప్పవన్నారు. పురోహితులు, పెళ్లికి వంట చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేస్తారన్నారు. మండల స్థాయి అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో చట్టాలపై అవగాహన కల్పించాలన్నారు. బడి మానేసిన విద్యార్థినులను గుర్తించి అవకాశం ఉంటే విద్యాభ్యాసం కొనసాగించేలా చేయాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ, ఎంపీడీవో కొండయ్య, అర్బన్ సిఐ లక్ష్మన్న, ఈఓఆర్‌డి రఘురామ్‌రావు, పంచాయతీ కార్యదర్శులు, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ హరిజన హాస్టల్ నూతన కమిటీ ఎన్నిక

ఉరవకొండ: పట్టణంలోని గాంధీ హరిజన హాస్టల్ ఉరవకొండ మండల కమిటీని ఉరవకొండ ఇన్‌ఛార్జి మీనుగ గోపాల్, హరిజన కోర్ కమిటీ సభ్యులు ఆనంద్‌రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పెద్ద ముష్టూరు ఎం.ఓబయ్య, ఉపాధ్యక్షులుగా రాకెట్ల ఆనంద్, రామాంజనేయులు, నెరమెట్ల సుంకన్న, బసవరాజు, రాజేష్, రామకష్ణ, చిన్నముష్టూరు శ్రీరాములు, ఆమిద్యాల రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శిగా పెద్దముష్టూరు రమేష్, ఈశ్వర్, మోపిడి తలారి ఓబులేసు, తలారి గంగా ద్రి, సహాయ కార్యదర్శి. వన్నూరు స్వామి, రామాంజనేయులు, ఆంజనేయులు, ట్రెజరర్‌గా మల్లప్ప, ఆమిద్యాల ధనుంజయ, వెంకటేశు, కార్యవర్గ సభ్యులను నియమించారు. జూన్ 15లోపు అన్ని గ్రామాల్లో కమిటీలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు కోనాపురం ఎర్రిస్వామి, పాల్తూరు ఆనంద రాజు, తలారి తిప్పయ్య, వన్నూరప్ప, మోపిడి వన్నూరుస్వామి, వెలిగొండ ఓబయ్య, కొనకొండ్ల లాయర్ భీమన్న, చిన్న ఆంజనేయులు, పెద్ద ముష్టూరు అర్జునప్ప, తదితరులు పాల్గొన్నారు .